ChimataMusic.com

# ఆరేసుకోబోయి పారేసుకున్నాను..

**చిత్రం: అడవి రాముడు (1977)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

## పల్లవి:

ఆమె: ఆరేసుకోబోయి పారేసుకున్నాను.. అరె.. అరె.. అరె.. అరె..
కోకెత్తుకెళ్ళింది కొండగాలీ!!
నువ్వు కొంటె చూపు చూస్తేనే చలి చలి.. చలి చలి..
హా.. చలి చలి!!

అతడు: పారేసుకోవాలనారేసుకున్నావు.. అరె.. అరె.. అరె.. అరె..
నీ ఎత్తు తెలిపింది కొండగాలీ!!
నాకు ఉడుకెత్తిపోతోంది.. హరి హరి.. హరి హరి..
హరి హరి!!

ఆమె: ఆరేసుకోబోయి పారేసుకున్నాను.. అరె.. అరె.. అరే.. అరె..

## చరణం 1:

ఆమె: నాలోని అందాలు నీ కన్నులా.. ఆరేసుకోనీ సందెవేళ..
అతడు: ఓ.. నా పాట ఈ పూట నీ పైటలా, దాచేసుకోనీ తొలి పొంగులా..

ఆమె: నాలోని అందాలు నీ కన్నులా.. ఆరేసుకోనీ సందెవేళ..
అతడు: హే.. నా పాట ఈ పూట నీ పైటలా, దాచేసుకోనీ తొలి పొంగులా!!

ఆమె: నీ చూపు సోకాలి..
అతడు: నా ఊపిరాడాలి..
ఆమె: ఆ.. నీ చూపు సోకాలి..
అతడు: నా ఊపిరాడాలి..
ఆమె: నీ జంట నా తీపి చలిమంట కావాలీ!!

అతడు: నీవింక కవ్వించకే.. కాగిపోవాలీ..
ఆమె: నీ కౌగిలింతలోనే.. దాగి పోవాలి!!

ఆమె: ఆరేసుకోబోయి పారేసుకున్నాను.. అరె.. హ.. అరె.. హ.. అరె.. హ.. అరె.. హ
కోకెత్తుకెళ్ళింది కొండగాలీ!!
అతడు: నాకు ఉడుకెత్తిపోతోంది.. హరి హరి.. హరి హరి..
హే.. హరి హరి!!

## <u>చరణం 2:</u>

అతడు: నీ ఒంపులో సొంపులే హరివిల్లు.. నీ చూపులో రాపులే విరిజల్లు..
ఆమె: ఆ.. నీ రాక నా వలపు ఏరువాక.. నీ కాక నీలిమబ్బు నా కోక!!

అతడు: నే వేగిపోవాలి..
ఆమె: నేనూగిపోవాలి..
అతడు: నే వేగిపోవాలి..
ఆమె: నేనూగిపోవాలి..
చెలరేగి ఊహల్లో ఊరేగి రావాలీ!!

ఆమె: ఈ జోడు పులకింతలే నా పాట కావాలీ..
అతడు: ఆ పాట పూబాటగా నిను చేరుకోవాలి!!

ఆమె: ఆరేసుకోబోయి పారేసుకున్నాను.. అరె.. హ.. అరె.. హ.. అరె.. హ.. అరె.. హ
కోకెత్తుకెళ్ళింది కొండగాలీ!!

నువ్వు కొంటె చూపు చూస్తేనే చలి చలి.. చలి చలి..
హా.. చలి చలి!!

**అతడు:** పారేసుకోవాలనారేసుకున్నావు.. అరె.. హా.. అరె.. హా.. అరె.. హా.. అరె.. హా
నీ ఎత్తు తెలిపింది కొండగాలీ!!
నాకు ఉడుకెత్తిపోతోంది.. హరి హరి.. హరి హరి..
హరి హరి!!

**అ, ఆ:** లాలాల లాలాల లాలాల లాలాల..
లల.. ల.. లల.. ల.. లల.. ల.. లల.. ల!!